



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం
23 డిసెంబరు 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నేషనల్ హెరాల్డ్ కేసు..
### సోనియా, రాహుల్‌కు నోటీసులు

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు
వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత





### అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ
## చట్టాన్ని రద్దు చేశారు: సీతక్క

# బీఆర్ఎస్‌ను ఎండగట్టాలి

**కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో విస్తృత చర్చకు సీఎం నిర్ణయం**

**బీఆర్ఎస్ హయాంలో చేసిన నిర్ణయాలు, ఒప్పందాలను సభలో బయటపెట్టాలి**

**అవసరమైతే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో నిజాలు చూపించాలి**

హైదరాబాద్: జల వివాదాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో విస్తృత చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని శాసనసభ వేదికగా పూర్తిగా ఎండగట్టాలని మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇటీవల విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను కాపాడడంలో విఫలమైందని చేసిన ఆరోపణల నేపథ్యంలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ పాలనలో జలాల వినియోగానికి సంబంధించిన నిర్ణయాలు, కేంద్రానికి రాసిన లేఖలు, కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని ఆధారాలతో సభలో వివరించాలని నిర్ణయించారు.సోమవారం రాత్రి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో దాదాపు మూడున్నర గంటల పాటు సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో తీసుకోవాల్సిన వైఖరి, చర్చించాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రాజెక్టులపై సమగ్ర చర్చతెలంగాణఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ, కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న అనుమతులు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను సభలో విస్తృతంగా చర్చించాలని సీఎం సూచించారు. సాగునీటి రంగంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి, బీఆర్ఎస్ చేస్తున్న

(మిగతా 2వ పేజీలో)



# 45 టీఎంసీలకు ఎట్ల ఒప్పుకున్నారు?

**పాలమూరు-రంగారెడ్డి జలహక్కులపై కాంగ్రెస్ చారిత్రక ద్రోహం**

**తక్షణమే కేంద్రానికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలి: హరీశ్‌రావు**

**లేకపోతే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ మోసాన్ని ఎండగడతాం**

హైదరాబాద్, డిసెంబర్ 22 : 90 టీఎంసీలతో ప్రతిపాదించిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 45 టీఎంసీలే చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ఒప్పుకుందో చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. "ఆ నీళ్లతో ఎవరు బతుకుతారు? మహబూబ్‌నగరా? నల్లగొండా? రంగారెడ్డి జిల్లానా?" అంటూ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది తెలంగాణ జలహక్కులకు తీరని ద్రోహమని పేర్కొంటూ, కేంద్రానికి రాసిన లేఖను తక్షణమే వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు.సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, పాలమూరురంగారెడ్డికి 90 టీఎంసీల నీటిని కేటాయిస్తూ కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవో246ను, 45 టీఎంసీలే సరిపోతాయని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖను చూపిస్తూ కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. డీపీఆర్ వెనక్కి వచ్చినా ప్రభుత్వం మౌనంగా ఉండటానికి కారణం ఏమిటని

(మిగతా 2వ పేజీలో)






### రాజకీయ మనుగడ కోసం
# కేసీఆర్ ఆరాటం

**ప్రజల తీర్పుతో కుదేలైన బీఆర్ఎస్**

**కుటుంబ రాజకీయాలే పార్టీ పతనానికి మూలం: మంత్రుల విమర్శ**

హైదరాబాద్, డిసెంబర్ 23: రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పూర్తిగా ఉనికి కోల్పోయిందని, ఆ పార్టీకి ఇప్పుడు తోలు తప్ప కండ లేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కండ కరిగిపోయిందని గ్రహించిన తర్వాతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన రాజకీయ మనుగడ కోసం ఫామ్‌హౌస్ వదిలి బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులపై ప్రేమతో కాదు, పార్టీని కాపాడుకోవాలనే ఆందోళనతోనే ఆయన ప్రజల ముందుకు వచ్చారని స్పష్టం చేశారు.సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి జూపల్లి మాట్లాడారు. బీఆర్ఎస్ పతనానికి కుటుంబ రాజకీయాలే ప్రధాన కారణమని చెప్పారు. కొడుకు, అల్లుడు చుట్టూ తిరిగిన పాలన వల్లే ప్రజల్లో ఆ పార్టీపై నమ్మకం కోల్పోయిందని, ఈ వాస్తవం కేసీఆర్‌కు ఇప్పుడు ఆలస్యంగా అర్థమైందన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి,

(మిగతా 2వ పేజీలో)

# గోవాలో ఎన్డీయేకు ప్రజాభిమాన ముద్ర

**జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం**

**సుపరిపాలన, అభివృద్ధి రాజకీయాలకు ప్రజల తీర్పు: ప్రధాని మోదీ**

**రాష్ట్ర ఆకాంక్షల నెరవేర్పునకు మరింత నిబద్ధతతో పని చేస్తాం**

**విజయానికి కారణమైన కార్యకర్తలకు ప్రధాని అభినందనలు**



న్యూఢిల్లీ, డిసెంబర్ 22:గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలనకు, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు స్పష్టమైన మద్దతు ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందిస్తూ, గోవా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం మరింత కట్టుదిట్టంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ విజయానికి కారణమైన పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తూ,

(మిగతా 2వ పేజీలో)



# నీటి హక్కులను తాకట్టు పెట్టింది బీఆర్ఎస్‌నే

**ఏపీకి మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది: ఉత్తమ్**

**పాలమూరు ప్రాజెక్టు పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారు?**

**మేడిగడ్డ కుంగింపుపై సిగ్గుపడాలి.. విమర్శలు మానాలి**

**పచ్చి అబద్ధాల మోతలో హరీశ్‌రావు దిట్ట: మంత్రి తీవ్ర వ్యాఖ్యలు**

హైదరాబాద్, డిసెంబరు 22 :తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టి, ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్న పార్టీ బీఆర్ఎస్‌నేనని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నీళ్లు అమ్ముకోవడమే కాకుండా కాంట్రాక్టులన్నీ కట్టబెట్టి

(మిగతా 2వ పేజీలో)

# మహ్మదాబాద్ వార్డు సభ్యునిగా నల్లబోతు సురేష్ ప్రమాణ స్వీకారం



**అభినందించిన బీకే మీడియా సీఈవో బద్దుల శ్రీధర్‌యాదవ్**

**బికే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీ కృష్ణయాదవ్**

యాదాద్రి, వార్త మిర్రర్ : మహమ్మదాబాద్ గ్రామ వార్డు సభ్యునిగా నల్లబోతు సురేష్ యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజల మద్దతు వార్డు సభ్యునిగా ఎన్నికైన నల్లబోతు సురేష్ యాదవ్ ను బీకే యాదవ్ మీడియా సీఈవో బద్దుల శ్రీధర్ యాదవ్, బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీకృష్ణ యాదవ్ లు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ముత్యాల అంజయ్య ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## అభివృద్ధే అజెండా

# శివన్నగూడలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

**మాటలకు పనులు తోడయ్యే పాలన: సర్పంచ్ రాపోలు యాదగిరి నేత స్పష్టం**

**ప్రతి సమస్యపై స్పందిస్తా: సర్పంచ్ రాపోలు హామీ..**

**అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దతు కీలకం...**

**ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తా: సర్పంచ్ యాదగిరి నేత**





మర్రిగూడ, వార్త మిర్రర్ : మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామ నూతన పాలకవర్గం అధికారికంగా కొలువుదీరడం ద్వారా గ్రామ పరిపాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్‌గా రాపోలు యాదగిరి నేత ప్రమాణ స్వీకారం చేయగా, ప్రత్యేక అధికారి తహసీల్దార్ శ్రీనివాస్ సర్పంచ్‌తో పాటు గ్రామానికి చెందిన 12 మంది వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం గ్రామంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన పాలనకు సంకేతంగా కనిపిస్తోంది. ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ రాపోలు యాదగిరి నేత మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి సహాయ సహకారాలతో శివన్నగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకడుగు వేయబోనని, మాటలకు పనులు తోడయ్యేలా పాలన సాగిస్తామని ఆయన తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య వ్యవస్థ బలోపేతం, త్రాగునీటి సరఫరా, గ్రామ రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గం కొలువుదీరడంతో శివన్నగూడ గ్రామంలో అభివృద్ధిపై ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలు గ్రామాన్ని స్థిరమైన అభివృద్ధి దిశగా నడిపిస్తాయన్న నమ్మకం గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదిగిరి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోడిగ నరసింహ, 12 వార్డుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# నూతన సర్పంచ్ లను అభినందించిన సీపీఐ నాయకులు

**జాతీయ కార్యదర్శి పల్లా, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే**





సంస్థాన్ నారాయణపురం. డిసెంబర్ 22( వార్త మిర్రర్ ) యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని నూతనంగా ఎన్నికైన సీపీఐ సర్పంచ్ లు కురిమిద్దె వినోద శ్రీనివాస్, ముత్యాల అంజయ్య, లను ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్ లను సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు లు అభినందనలు తెలిపారు. వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విశ్వాసం తో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు గ్రామాభివృద్ధి నీ మన లక్ష్యం గా పెట్టుకుని పని చేయాలని ఆయన సూచించారు. పారదర్శక పాలన సంక్షేమ పథకాలు సమర్థాములు మౌలిక సదుపాయాలు మెరుగుదలపై దృష్టి సారించాలని కోరారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తాయని అన్నారు. సంస్థాన్ నారాయణపురం సీపీఐ మద్దతు తో విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం,సీపీఐ నాయకులుపొట్ట శంకరయ్య,కలకొండ సంజీవ, బి. జగన్, పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

# భర్తతో గొడవపడి ఇంటి నుండి అదృశ్యమైన రోహిణి



మిర్యాలగూడ , డిసెంబర్ 22:-( వార్త మిర్రర్) : భర్త గొడవ పడి ఇంటి నుండి గృహిణి అదృశ్యమైనట్టు రూరల్ ఎస్ఐ ఏం. లక్ష్మయ్య సోమవారం తెలిపారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మెరుగు వసంత కుమార్ మొదటి కూతురు విరిజ వివాహం గత పది సంవత్సరాల క్రితం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన ధారా సంతోష్ తో జరిగినది. వారికి ముగ్గురు పిల్లలు సంతానంగా కలరు గత నెల రోజుల నుండి విరిజకు ఆమె భర్త సంతోష్ మధ్య కుటుంబ విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవనీ ఈ నెల 20 విరిజ ఆమె భర్త సంతోష్ లు గొడవపడి విరిజ తన తల్లి గారింటికి వెళుతున్నానని చెప్పి ఇంటిలో నుండి వెళ్ళినది కానీ తన తల్లి ఇంటికి గాని తన భర్త గ్రామమైన గూడూరుకి గాని రాలేదనే విషయమై విరిజ తండ్రి మెరుగు వసంత కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవరం



మిర్యాలగూడ , డిసెంబర్ 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ కిష్టాపురం, హటియా తండా, వాచ్య తండా, జైత్ర తండా గ్రామపంచాయతీలో సోమవారం గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు , ఉపసర్పంచ్లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ అనంతరం జైత్రతండాలో పలు ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, గడగోజ అశోక్, ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# కల్వకోట గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన గుగ్గిళ్ల రమేష్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 22 : మేడిపల్లి మండలము కల్వకోట గ్రామములో సర్పంచ్ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన గుగ్గిళ్ళ రమేష్, ఉప సర్పంచ్ అదే రవితేజ వార్డు సభ్యులు చంద భూమక్క, మొహమ్మద్ యూసుఫ్, నమతా బాద్ నవీన్, పల్లి మనోజ్, ఆదే మౌనిక, మొహమ్మద్ ముజాహిద్, గుగ్గిళ్ళ గంగరాజు,ఎల్ల రాజేష్ మరియు గ్రామస్తులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగ్గిల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన స్వలాభాల కోసం కాకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. గ్రామంలో ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లింగంపల్లి గ్రామ సర్పంచ్‌గా శోభపరమేశ్వర్ ప్రమాణస్వీకారం

వార్త మిర్రర్: నవాబ్ పేట్ డిసెంబర్ 22 : నవాబ్ పేట్ మండలం లింగంపల్లి గ్రామంలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శోభ పరమేశ్వర్, ఉప సర్పంచ్ గా శ్రీమతి ప్రవీణ కుమార్ మరియు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. అనంతరం గ్రామ ప్రజలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎంఆర్‌కె చౌదరి కుమారుడు జనిత్ చౌదరి జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి కుమారుడు చిరంజీవి జనిత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు,ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని చిరంజీవి జనిత్ చౌదరి తో కేక్ కట్ చేయించి, ఆశీర్వ దించడం జరిగింది . ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# పడమటిపల్లి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పల్లా శ్రీకాంత్ రెడ్డి

దేవరకొండ డిసెంబర్ 22 వార్త మిర్రర్ : పడమటిపల్లి గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని పల్లా శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నాడు నూతన పాలకవర్గం స్పెషల్ ఆఫీసర్ నాగయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో కొలువు తీరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పడమటపల్లి గ్రామ సర్పంచ్ గా పల్లా శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ కిన్నెర జయసుధ వార్డు సభ్యులుగా జ్యోతి అశోక్ అంబయ్య రవీందర్ రెడ్డి చిన్న యాదయ్య రమణమ్మ అంజయ్య యాదయ్య రాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా సహకరించాలని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు సమావేశంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు దృష్టికి తీసుకురావాలని గ్రామాన్ని పారిశుద్ధ రహిత గ్రామంగా తీర్చిదిద్దామని వారు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హైస్కూల్లో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు.కోరుట్ల






వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 22.కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో గల సాయి జీనియస్ హై స్కూల్లో సోమవారం గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణితశాస్త్రానికి సంబంధించిన పలు చిత్రాలు, గణిత నమూనాలను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చౌకి రమేష్ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, గణితశాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన అమూల్యమైన కృషి, సాధించిన విశేష విజయాల గురించి వివరించారు. అలాగే విద్యార్థులు కష్టంగా భావించే గణితాన్ని సులభంగా ఎలా నేర్చుకోవాలి, గణితశాస్త్ర సిద్ధాంతాలపై అవగాహన ఎలా పెంచుకోవాలో సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గణిత నమూనాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి చౌకి సుధా మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై మరింత ఆసక్తిని పెంపొందించుకొని భవిష్యత్తులో మంచి ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రగతిలో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న 200కు పైగా వర్కింగ్ మోడల్స్,విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు.**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 22జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాసంస్థలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 200కు పైగా వర్కింగ్ మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. గణిత శాస్త్రానికి సంబంధించిన త్రికోణమితి, ఎత్తులుదూరాలు కొలిచే విధానం, వివిధ ఫార్ములాలు, ఏటీఎం నమూనా తయారీ,బేసిసరి సంఖ్యలు కనుగొనే పద్ధతి, ఇండియన్ కరెన్సీ వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక మోడల్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థుల గణిత నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించింది. అనంతరం కేక్ కట్ చేసి గణిత శాస్త్రం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, గణిత శాస్త్రం విద్యార్థుల్లో తార్కిక ఆలోచన శక్తిని పెంపొందిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంచి, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడతాయి" అని తెలిపారు. ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల చేయూత అభినందనీయం: వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య




వార్త మిర్రర్ ప్రతినిధిపెద్ద అంబర్ పేటలో 570 కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ జెడి డాక్టర్ జాన్ బాబు, పురపాలిక కమిషనర్ రవీందర్ రెడ్డి, షేర్ ద విజన్ చైర్మన్ నారాయణరావుపెద్ద అంబర్పేట్ లో జరిగిన కార్యక్రమంలో నిత్యావసర సరుకులు అందుకున్న లబ్ధిదారులు కుష్టు వ్యాధిగ్రస్తులకు "షేర్ ద విజన్" సంస్థ మానవతా సాయం అందించడం అభినందనీయమని వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు.రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేటలో రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ లెప్రసీ విభాగం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, పురపాలిక కమిషనర్ రవీందర్ రెడ్డి, సీనియర్ జాతీయ నాయకుడు కళ్లెం బాల్ రెడ్డి లతో కలిసి రాష్ట్రంలోని 17 కుష్టు వ్యాధిగ్రస్తుల కాలనీలకు చెందిన 570 కుటుంబాలకు రూ. 8 లక్షలు విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లు, నూతన వస్త్రాలను సోమవారం పంపిణీ చేశారు. పెద్ద అంబర్పేట్ లోని కళ్లెం బాల్ రెడ్డి వేడుకల మందిరంలో నిర్వహించిన ఈ వితరణ కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు వివిధ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వంతో పాటు మానవత్వంతో స్పందించి దాతలు అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షేర్ ద విజన్ సేవా సంస్థ అధ్యక్షుడు నారాయణరావు మాట్లాడుతూ,మనలాగే మన పొరుగు వారిని ఆదరించాలని, సంపాదించిన దాంట్లో కొంత ఆపన్నులకు అందించాలని ఈ సేవా సంస్థను స్థాపించి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు, కండరాల క్షీణత వ్యాధి బాధితులకు, అనాథ, మానసిక వికలాంగుల ఆశ్రమాలకు నిత్యావసర సరుకులను, దుప్పట్లు, వస్త్రాలను అందించామని వివరించారు. క్రిస్మస్ సందర్భంగా కుష్టు బాధిత కుటుంబాల ముఖాల్లో సంతోషం చూసేందుకు ఈ సహాయం చేస్తున్నామని వివరించారు. మనం పొరుగువారికి సహాయ పడితే, దేవుడు మనల్ని ఆశీర్వదిస్తాడని వెల్లడించారు. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ (లెప్రసీ విభాగం) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డి. జాన్ బాబు మాట్లాడుతూ, సమాజంలో నిరాదరణకు గురవుతున్న కుష్టు వ్యాధి గ్రస్తులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి, వారు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు సహకారం అందిస్తున్న షేర్ ద విజన్ సంస్థను అభినందించారు. ఎస్. ఎల్.ఏ. పి. రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, జాతీయ నాయకుడు కళ్లెం బాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# సందర్శకులను ఆకట్టుకుంటున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ....



మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా, నేషనల్ జ్యూట్ బోర్డు మరియు శిల్పారామం సంయుక్త నిర్వహణలో 450 స్టాల్స్ శిల్పారామం లో కొలువుతీరిఉన్నాయి. ఝూముదని, మంగళగిరి , గొల్లబామ , నారాయణపేట, కాశ్మీరీ సిల్క్, చికెంకారి వర్క్, బనారస్, చీరలు అందుబాటులో ఉన్నాయి. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు పంపించిన సిద్ది ధమాల్ ఆఫ్రికన్ ట్రైబ్స్ శ్రీ హనీఫ్ అబుబ్బల్ మీయవ బృందం అలరించింది. శ్రీమతి పద్మ కళ్యాణ్ గారు నిర్వహిస్తున్న శంభు కింకిణి ఫెస్టివల్ లో కళాకారులూ సంచలన, పదవర్ణం, వసంత స్వరజతి అంశాలను సంచలన స్కూల్ అఫ్ డాన్స్ శ్రీమతి పద్మకళ్యాణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి మెప్పించారు. కీర్తి శేషులు పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి ఆర్ట్ అకాడమీ శ్రీమతి వెంపటి శ్రీమోయి బృందం శ్రీ కృష్ణ పారిజాతం నృత్య రూపకం ఎంతగానో అలరించింది.

# ముగ్ధంపల్లి గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన శిగ నరేష్ గౌడ్



ప్రత్యేక ప్రతినిధి(వార్తా మిర్రర్) డిసెంబర్ 22:ఈరోజు బీబీనగర్ మండలం ముగ్ధంపల్లి గ్రామ సర్పంచిగా శిగ నరేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం సందర్భంగా గ్రామ సెక్రెటరీ శైలజ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ మాట్లాడుతూ ముగ్ధంపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈరోజు సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను మరియు గ్రామంలో ఉన్న అనేక సమస్యలన్నిటిని నా దృష్టిలో ఉంచుకొని అంచలవారిగా ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తానని గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు అందరి ఆశీర్వాదం అందరి సహాయ సహకారాలు నాకు ఎప్పటికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూను, గ్రామ అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిపార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి పరస్థానని అన్నారు గ్రామంలో ప్రతి పౌరుడు ఎలాంటి సమస్య ఉన్న గాని నాకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఫోను ద్వారా గాని తెలిపిన వెంటనే నేను మీ దగ్గర ఉండి సేవకునిగా పనిచేస్తానని భగవంతుని సాక్షిగా ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న అందరూ సమక్షంలో నేను తెలియజేస్తున్నానని అన్నారు ఉపసర్పంచ్ శెట్టి సోని వార్డు మెంబర్లు ఎంజాల వెంకటేష్ మట్ట గోపికృష్ణ గౌడ్ ఎర్ర ప్రసన్న రెడ్డి గోరుగంటి శంకర్ వడ్ల కొండ బాలకృష్ణ పాదం రాధిక బండారి సురేష్ గ్రామ సెక్రెటరీ శైలజ గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది

# గ్రామ అభివృద్ధికి నిస్వార్థ సేవ చేస్తా: తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

**అన్ని రంగాల్లో గ్రామాన్ని స్వయం సమృద్ధిగా అభివృద్ధి పథంలో నడిపిస్తా!**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మీడియాతో ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర శాఖల, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నీరు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, పర్యావరణం వంటి రంగాల్లో గ్రామాన్ని స్వయం సమృద్ధిగా అభివృద్ధి నడిపిస్తాననిఅన్నారు. ప్రజా భాగ్యస్వామ్యంతో గ్రామస్తులందరినీ కలుపుకొని ప్రణాళి కలు వేసి, కేవలం ఒకే రంగానికి కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి జరగడానికి కృషి చేస్తా అన్నారు



## నూతన సర్పంచ్‌ను సన్మానించిన తలసాని అనిల్ రెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 22వార్త మిర్రర్ ప్రతినిధి:ఊర్కొండ మండలంలోని ఇప్పపహాడ్ గ్రామంలో సోమవారం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ బెక్కెరి సునీతరాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ దుబ్బ భాగ్యరాణిశివతో పాటు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తలసాని అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత - ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన నిరేటి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. బిజెపి నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం గా రూ" 5000 రూపాయలుమహబూబ్ నగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి రూ"3000మాజీ ఉపసర్పంచ్ శివరామ్ రెడ్డి రూ"1000 మొత్తం 9000 వేయిల రూపాయలుగ్రామ నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు యువనాయకులు ధర్మారెడ్డి కొండం సురేష్, నరసింహ నాగయ్య కృష్ణయ్య బాలరాజు రాఘవేందర్ దశరథ ఆంజనేయులు,ఆనంద్,బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.





## తాజ్ పూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన- ర్యాకల సంతోష- శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ గా ర్యాకల సంతోష- శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. మరియు ఉప సర్పంచ్ గా వరిగంటి కృష్ణ ,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహమ్మద్ యాకూబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మి బాలరాజ్, బిట్కూరి మహేష్, ఓరుగంటి మానస నాగరాజు, ఎస్.కె హైమత్ ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ,స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో సి.హెచ్ శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు, ప్రజలు యువత, మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## సంస్థాన్ నారాయణపురం పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి -ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం- పల్లా వెంకట్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి మరియు వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పాల్గొని అధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ పాలవక వర్గం సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు మరియు ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి మా సహకారం ఉంటుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## స్థానిక ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఉప సర్పంచ్‌కు ఘన సన్మానం- గెలుపొందిన వారిని సన్మానించిన తల్లోజు ఆచారి

కల్వకుర్తి, డిసెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఉప సర్పంచ్ శ్రీనివాసులును, సర్పంచ్ అభ్యర్థి మంగ మల్లేష్ ను,వార్డు సభ్యులను సోమవారం జీడిపల్లి గ్రామంలో ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మంగ మల్లేష్ మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం గెలుపొందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ద్వారా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఉప సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ..తన పై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, అందరి సహకారంతో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన నూతన వార్డ్ మెంబర్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 22జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 9 వ వార్డు సభ్యుడిగా గెలుపొందిన మ్యాకల రాజు జగిత్యాల కి చెందిన డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి (అరుణ హాస్పిటల్) కి మర్యాద పూర్వంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి రాజు ను అభినందనలు తెలిపి ఘనంగా సన్మానంచడం జరిగింది.



## ప్రజా భాగ్యస్వామ్యంతో అన్ని రంగాల్లో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి.!

### నారాయణపురం గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నస్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా భాగ్యస్వామ్యంతో గ్రామ ప్రజలందరిని కలుపుకొని ప్రణాళికలు వేసి అన్ని రంగాల్లో గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలి అన్నారు. గ్రామంలో నీరు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి పరిశుభ్రత, పర్యావరణం వంటి రంగాల్లో గ్రామాన్ని స్వయం సమృద్ధిగా అభివృద్ధి పథంలో నడిపించాలని తెలిపారు



## జెసిపి సహాయం తో మట్టిని తొలగించిన 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్ ) డిసెంబర్ 22:ఈరోజు భువనగిరి పట్టణ 23వ వార్డులో బ్రాహ్మణవాడ శివాలయం గల్లీలో పురాతనమైన ఇల్లు కూలి రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని మరియు రోడ్డు మీదకు వచ్చిన పిచ్చి చెట్లను మున్సిపల్ జెసిబి తో తొలగిపించిన మాజీ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో పురాతనమైన ఇల్లు గత కొన్ని రోజుల క్రితం కూలిపోవడంతో కూలిన మట్టి మొత్తం రోడ్డుమీద రావడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది ప్రజా సమస్యల పరిష్కారం దిశగా మున్సిపల్ కమిషనర్ రామలింగం దృష్టికి ఇట్టి సమస్యను తీసుకువెళ్లగానే వెంటనే మున్సిపల్ సిబ్బందితోపాటు మున్సిపల్ జెసిపితో రోడ్డుపైకి వచ్చిన మట్టిని మొత్తం తొలగించడం జరిగింది పురాతనమైన ఇండ్లు మరియు శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్ల యజమాన్యాలు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్తగా కూల్చివేయాల్సిందిగా కోరుతున్నాము ఓపెన్ ప్రైవేట్ ప్లాట్ల యజమాన్యాల కూడా మీ మీ ప్లాట్ లలో పేర్కొన పిచ్చి చెట్లను మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి మీ స్థలాలను ఉంచాలని కోరుకుంటున్నాము అట్టి స్థలాలలో వివిధ రకాల మైన వ్యర్థాలు వెయ్యడం వల్ల అట్టి ప్లాట్ లలో పాములు క్రిమి కీటకాలు సంచరించి ప్రజలకు ప్రమాదాలు జరిగే సందర్భాలు ఉన్నందున మీరు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వార్డులో ఉన్న ఖాళీ స్థలాల ప్లాట్ల యజమాన్యాలకు ప్రజలను విజ్ఞప్తి చేయడం జరిగింది ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేమోజు మల్లికార్జున్ సులోచన పార్వతమ్మ శారద రంగమ్మ జయమ్మ శేషు విష్ణు వరుణ్ తేజ్ ప్రణయ్ పట్నం వేణు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఐక్యత ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయట



కల్వకుర్తి డిసెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- మాడుగుల మండలంలోని ఉచిత కంటి వైద్య శిబిరం రెండవ రోజు సందర్శించిన మాడుగుల మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి, మరియుమాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి, సోమవారం 450 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా295 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ 19 మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకి ఎంపిక227 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ సోమవారం కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన,మాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి మరియు మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, క్యాంప్ సేవలను ఉద్దేశించి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అందుబాటులోమాడుగుల పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లోప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్- సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి శస్త్ర చికిత్స శిభిరం సేవలు నిజంగా అభినందనీయం అని,"ప్రజారోగ్యం పట్ల ఉన్న బాధ్యతతో, పేద ప్రజలకు అందుబాటులో లేని ఖరీదైన కంటి శస్త్ర చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం గొప్ప విషయమని,నిరుపేదలకు చాలా రకాల సేవలను వ్యక్తిగతంగా ముందుకు వచ్చి చేపడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ఇలాంటి సేవలు ఇంక పెద్ద ఎత్తున కొనసాగిస్తూ సుంకిరెడ్డి గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని తెలుపుతూ, ఈ శిబిరానికి వృద్ధులు, మహిళలు,రైతులు పెద్ద సంఖ్యలో వినియోగించుకుంటున్నారని,ఇక్కడ ఉచిత కంటి పరీక్షలతో పాటు,ఉచిత కంటి అద్దాల పంపిణీ మరియు కంటి శుక్లాల గల వారికి ఖరీదైన వైద్యం కూడా ఉచితంగా అందించడం అభినందనీయం అని, మాడుగుల మండలంలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. క్యాంప్ ను ఉద్దేశించి మాడుగుల ఐక్యత ఇంచార్జ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిభిరాన్నిదాదాపుగా 750 మందికి పైగా సందర్శించగా,516 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా,వీరిలో 356 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని,19 మందికి పైగా కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక అయ్యారని తెలుపుతూ ఈ శిభిరం సేవలు ఇంకా ఏడు రోజుల పాటు కొనసాగనున్నాయని,పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ కూడా ఈ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ సూదిని రాంరెడ్డి,అభ్యుదయ భారత్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి గార్లతో పాటు నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్,ఉపసర్పంచ్ సూదిని శరత్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్,వార్డు మెంబర్ మిద్దె రాములు, పరమేశ్, సీనియర్ నాయకులు మస్కా విష్ణు, గౌని అరవింద్ గౌడ్,విజయ్ మయూరి లతో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పడమటి తండా సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన దివ్య శంకర్ నాయక్

### మంచినీటి సౌకర్యం, రైతుల పొలాలకు రోడ్డు కోసం తన మొదటి సంతకం

### తండా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

### ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### :దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు





డిండి(గుండ్లపల్లి) డిసెంబర్ 22 వార్తా మిర్రర్ నూతనంగా సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి తండాలో మంచినీటి సౌకర్యం కోసం, రైతులకు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు వీలుగా రోడ్డును వేస్తానని తన మొదటి సంతకాన్ని చేసి సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన పడమటి తండా సర్పంచ్ దివ్య శంకర్ నాయక్. డిండి (గుండ్లపల్లి) మండలం పడమటి తండా లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం తండాలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పడమటి తండా సర్పంచిగా మూనవత్ దివ్య శంకర్ నాయక్ , వారి పాలకవర్గం కూడా వారితోపాటు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నూతన సర్పంచ్ దివ్య శంకర్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆశీర్వదించినా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.తమ స్వలాభాల కోసం కాకుండా తాండ అభివృద్ధి కై పాటుపడతానని వారు తెలిపారు. గత పాలకుల పాలనలో తండా అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో తాండాను మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తానని ఆమె తెలిపారు. తండాలో ఎటువంటి ఆటుపోట్లు లేకుండా ప్రతి పౌరుడు ని సక్రమమైన మార్గంలో నడిచే దిశగా పనిచేస్తానని తండాలో సకల సౌకర్యాలు ప్రజలకు అందేలా పనిచేస్తానని ఆమె అన్నారు. అంతేకాకుండా అర్హులైన వారికి ప్రజా ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ ఇల్లు వృద్ధులకు పెన్షన్లు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని వారు తెలియజేశారు. అనంతరం తండాలో భారీ ర్యాలీ నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచును తండావాసులు సాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..

# నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన లోడే రవి (రఘు)గౌడ్

### జ్ఞాపికను అందచేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్.సంస్థాన్



నారాయణపురం,డిసెంబర్ 22,( వార్త మిర్రర్)సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రవి (రఘు) గౌడ్ సోమవారం గ్రామ పంచాయతీలో పదవి స్వీకారం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రఘు గౌడ్ నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అనంతరం జ్ఞాపికను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి నరేష్ గౌడ్,గడ్డం అంజయ్య,పంచాయతీ సెక్రటరీ కిషన్ నాయక్,కారోబార్ లోడే యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు,బొంగు నవీన్,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన ముంత విజయలక్ష్మి-మల్లేష్

### ముదిగొండ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

### ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు



దేవరకొండ డిసెంబర్ 22 వార్తా మిర్రర్:::::నూతనంగా సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా కమలాపూర్ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ముంత విజయలక్ష్మి-మల్లేష్ వారి పాలకవర్గం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవరకొండ మండలం ముదిగొండ లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ముదిగొండ సర్పంచిగా ముంత విజయలక్ష్మి-మల్లేష్, ఉప సర్పంచ్ గా మల్లేపల్లి జీవన్ రెడ్డి వారి పాలకవర్గం కూడా వారితోపాటు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నూతన సర్పంచ్ ముంత విజయలక్ష్మి-మల్లేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆశీర్వదించినా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.తమ స్వలాభాల కోసం కాకుండా గ్రామ అభివృద్ధి కై పాటుపడతానని వారు తెలిపారు. గత పాలకుల పాలనలో గ్రామ అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా పనిచేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలో ఎటువంటి ఆటుపోట్లు లేకుండా ప్రతి పౌరుడు ని సక్రమమైన మార్గంలో నడిచే దిశగా పనిచేస్తానని గ్రామంలో సకల సౌకర్యాలు ప్రజలకు అందేలా పనిచేస్తానని ఆమె అన్నారు. అంతేకాకుండా అర్హులైన వారికి ప్రజా ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ ఇల్లు వృద్ధులకు పెన్షన్లు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని వారు తెలియజేశారు. అనంతరం లో భారీ ర్యాలీ నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచును గ్రామ ప్రజలు సాల్వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..

# సంస్థాన్ గ్రామ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేగా తోడుంటా- ప్రజా ప్రతినిధులు అంకిత భావంతో పనిచేయాలి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినారాయణపూర్ నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి విచ్చే సిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నూతనంగా సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామిని ఉప సర్పంచ్ మల్లారెడ్డిని, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ విజయలక్ష్మి- లింగస్వామి నిర్వహి ంచిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొని, మాట్లాడుతూ గ్రామా ల అభివృద్ధి, ప్రజల సంక్షేమం ధ్యేయంగా నూతన ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు స్వచ్ఛమైన, పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా అడుగులు వేయాల ని కోరారు, గ్రామ అభివృద్ధికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఈ మీ ప్రయాణంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను ఎల్లప్పుడూ తోడుంటానని హామీ ఇచ్చారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషిచేసి సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మహ్మద్ ఖాజా పటేల్ పిల్లల హాఖికా పంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా పటేల్ పిల్లల హాఖీకా ఫంక్షన్ సందర్భం గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ కార్పొరేటర్ లు నార్నె శ్రీనివాస్, ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధర్ లతో సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, భాషా, తులసి, కమలాకర్ రెడ్డి, నాని, అభి, బొజ్జా రవి, వెంకట్ రావు, మూర్తి, తదితరులు పాల్గొని పిల్లలను ఆశీర్వదించటం జరిగింది .



## రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం



మిర్యాలగూడ డిసెంబర్ 22:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రైల్వే స్టేషన్ నుంచి 150 మీటర్ల దూరంలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభించిందని రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపారు. సోమవారం ఉదయం రైల్వే కీ మ్యాన్ శ్రవణ్ కుమార్ ట్రాక్ చెకింగ్ చేస్తుండగా రైల్వే సమీపంలో 30 నుండి 35 సంవత్సరాలున్న బ్లాక్ జీన్స్ ప్యాంట్, తెలుపు ఆకాశపునీలపు రంగు అంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. కి మ్యాన్ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారనీ తెలిపారు. అతని చేతిపై ఐ లవ్ యూ వెంకటేష్, లోకేష్, టాటూ అని పచ్చ బొట్టు రాసి ఉందని తెలిపారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి మార్చురీ నిల్వ చేశారు. గుర్తిస్తే రూరల్ ఎస్ఐ కు ఫోన్ చేయాలని కోరారు.




## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితా లో నమోదు చేసుకోవాలి..

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలో ఓంకార్ నగర్ లక్ష్మీ నగర్ కాలనీ సాయిబాబా మందిరం దగ్గర ఈరోజు నూతన ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు నమోదు చేసుకోగలరని మనవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర గౌడ్, మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, నల్లూరి పట్టాభిరామ్, పారానంది నాగులు, జాజి రావు శీను, ప్రభాకర్ మహేష్, చోటురామ్ దుర్గ మహిళా నాయకురాలు మాధురి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



## జిల్లెపల్లి గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ ప్రసన్న

దేవరకొండ డిసెంబర్ 22 వార్త మిర్రర్::::దేవరకొండ మండలం జిల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన గొట్టే లక్ష్మీ ప్రసన్న ఉపసర్పంచ్ పోతురాజు ధనరాజు వార్డు సభ్యులు పండ్ల శ్యామలమ్మ సంకు అలివేలు ఎయిర్టెల్ రమేష్ గొట్టె కిరణ్ నీరుగాంటి సైదులు సంకపల్లి సంగీత సంకేపల్లి నరేష్ రెడ్డి లు గ్రామ పెద్దలు గ్రామస్తులు అధికారుల ఆధ్వర్యంలో ప్రమాణ శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన స్వలాభాల కోసం కాకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ గతంలో గ్రామ అభివృద్ధి అందంగా మాత్రం జరగగా ఈ ఐదు సంవత్సరాలు ప్రజా పాలన లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వన బాల్నాయక్ ఆశీర్వాదంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె తెలిపారు గ్రామంలో సకల సౌకర్యాలు ప్రజలకు అదే విధంగా ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తూ ఉంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపుతో కౌలుదారు, పట్టేదారు కాంగ్రెస్ నాయకులకు భయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 22జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జరిగిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు మోర పెల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టు ప్రజలు సర్పంచ్ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారు. అయినా గాని పట్టేదారు కాంగ్రెస్, కౌల్ దార్ కాంగ్రెస్ అని చెప్పుకునే వీరు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను టార్గెట్ చేసి బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ వారి పార్టీలో చేరాలని గెలిచిన అభ్యర్థులకు ఇష్టం లేకున్నా గాని బలవంతంగా కండువాలు కప్పి మా పార్టీలో చేరారని ప్రగల్బాలు పలుకుచున్నారు. ఇట్టి రాజనీతికి ప్రజల అభివృద్ధికి, నియోజకవర్గం అభివృద్ధి కొరకు పనులు చేసి చూపించాలని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తున్నది. జగిత్యాల జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలం చూసి రాయికల్ పట్టణంలో, మండలంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కడుతుండడం చూసి ఓర్వలేక భయపడి కౌలుదారు, పట్టేదారు కాంగ్రెస్ నాయకులు వారి అధిష్టానం లో వారి అధిష్టానం వర్గాల మండలాలు పొందేటందుకు బిజెపి బలపరిచి ప్రజాక్షేత్రంలో గెలిచిన అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా బిజెపి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలిచిన అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసిన యెడల తగిన గుణపాఠం మా భారతీయ జనతా పార్టీ నాయకులు చెప్తారు. ఇకనైనా మీ వక్రబుద్ధి మానుకొని ప్రజాక్షేత్రంలో ప్రజల అభివృద్ధికి తోడ్పడండి అని భాజపా రాష్ట్ర నాయకులు మోరపల్లి సత్యనారాయణ రావు హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా కోశాధికారి



సుంకేటి దశరథ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకులు ధోనికెల నవీన్, జిల్లా నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, రాయికల్ పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శులు కున్నారపు భూమేష్ బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, అల్లే నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కురుమ నారాయణరెడ్డి, ఏనుగు ముత్యం రెడ్డి, మంగళారపు లక్ష్మీనారాయణ, పట్టణ నాయకులు మచ్చ నారాయణ, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, సామల సతీష్, దాసరి రవి, భూత్ అధ్యక్షులు కల్లెడ శేఖర్, ప్రేమ్ రెడ్డి, వాసం నరసయ్య, శ్రీ గద్దె సుమన్, సదుల అశోక్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసం రమ, భూత్ అధ్యక్షులు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆలోచనతోనే పంచాయతీలకు నేరుగా నిధులు.. గ్రామాల అభివృద్ధిని ఎవరు ఆపలేరు

### ఉపాధి హామీ పథకం గ్రామాలకు వరం

### ప్రభుత్వ విధి విధానాలకనుగుణంగా పాలన సాగాలి: మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 22పంచాయతీలు కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండ 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీలకు ఢిల్లీ నుండి నేరుగా అభివృద్ధికి నిధులు వచ్చేలా రూపకల్పన చేసింది నాటి ప్రధాని రాజీవ్ గాంధీ అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారంరోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో అల్లిపూర్, ఉప్పు మడుగు, అయోధ్య, మైతాపూర్ గ్రామాల్లో సర్పంచ్ ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నేను లేనిది గ్రామాల అభివృద్ధి ఎక్కడినుండి చేస్తారని అనేటోళ్లు ఉన్నారని, మీ ఓట్లప్పుడు అడ్డుగా తిరిగారని పరోక్షంగా ఆరోపించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన నిధులు ప్రత్యక్షంగా కేంద్రం 15 ఆర్థిక నిధులు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ నుండి, గ్రామాల అభివృద్ధికి వరం లాంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గ్రామపంచాయతీల అభివృద్ధి జరుగుతుందని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించాలని, పల్లెలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసిందన్నారు. ఈ పథకం తోనే గ్రామాల్లో హరితహారం, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, సిసి రోడ్లు, మరుగుదొడ్లు, పాఠశాల భవనం నిర్మాణం లాంటి పనులను చేపట్టినట్లు తెలిపారు. గతంలో లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం



హాయంలో మక్కల కొనుగోలు చేపట్టామని ఎకరాకు 18 క్వింటాళ్లు సూచించడంతో అధిక దిగుబడితో రైతులు నష్టపోతున్నారని మొక్కజొన్న రైతుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎకరాకు 25 క్వింటాళ్లు మక్కలను కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి కి లేక రాయడంతో ప్రభుత్వం నిర్ణయంతో మక్కలు ఎకరాకు 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, మాజీ జెడ్పిటిసి గోపి మాధవి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నూతన సర్పంచులు తలారి నాగమణి రాజేష్, ఏంబారి గౌతమి, కొత్తకొండ రోజా, సిరిపురం లక్ష్మి, బోదాసు చంద్రశేఖర్, ఆకుల అంజయ్య గౌడ్, పరాచ శంకర్, నాయకులు తంగెళ్ల రమేష్, మహిపాల్ రెడ్డి, నరసయ్య, భూమయ్య, అత్తినేని గంగారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీనూతన పాలకవర్గంలో ఉపసర్పంచిగా ఎలిజాల శ్రీను బిజెపి సంస్థాన్

నారాయణపూర్ డిసెంబర్ 22( వార్త మిర్రర్ ): నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామంలో దశాబ్దకాలంగా పార్టీ కి చేసిన సేవలను గుర్తించి మండలం లోనే అత్యధిక మెజారిటీ 100 ఓట్ల మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు,గ్రామంలో 10 వార్డులకు గాను ఎనిమిది వార్డుల మెజారిటీతో ఉపసర్పంచ్ గా ఎలిజాల శ్రీను నియమితులయ్యారు, విజయనందించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ కృతజ్ఞతుడై ఉంటానని అన్నారు,గత దశాబ్ద కాలంలో గ్రామంలో ఎన్నో సేవలు అందిస్తున్న సేవలకు భారీ మెజారిటీ నిదర్శనమని, రాజకీయాల కతీతంగా గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## పుట్టపాక సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్‌సంస్థాన్

నారాయణపురం( వార్త మిర్రర్) డిసెంబర్ 22:సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గా భారీ మెజార్టీతో విజయం సాధించిన గజం అనిత సత్యనారాయణ కు సోమవారం పుట్టపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్. ఈ సందర్భంగా బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గజం సత్యనారాయణ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడం జరిగింది అయినప్పటికీ ఆయన మొక్కవోని ధైర్యంతో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదల్లో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుకు వచ్చి వారికి ధైర్యాన్ని కల్పిస్తూ వచ్చారని. దాని ఫలితమే ప్రస్తుతం జరిగినటువంటి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఓట్లు వేసి గ్రామ ప్రజలు గెలిపించుకున్నారు అని ఆయన అన్నారు. సర్పంచ్ పదవితో మరింత బాధ్యత పెరిగిందని గతంలో లాగా రాజకీయాల కతీతంగా అందరికీ అందుబాటులో ఉండి పుట్టపాక గ్రామాన్ని అభివృద్ధి దిశగా ప్రయాణించేలా తమ కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గూడ పవన్,భారతరాజు లక్ష్మణ్, గజం శ్రీకాంత్, రేలగడ్డ స్వామి, కర్నాటి ప్రవీణ్, పాల్గొన్నారు.



## శేరిగూడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి

శంకర్‌పల్లి: డిసెంబర్ 22:వార్త మిర్రర్ : శేరిగూడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం నూతన సర్పంచిగా నివేదిత ప్రమాణ స్వీకారం చేసి మాట్లాడారు. గ్రామానికి సేవ చేసే భాగ్యం సర్పంచ్ రూపంలో తొలిసారి లభించింది. సర్పంచ్ గా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. గ్రామస్తులకు నూతన సర్పంచ్ నివేదిత ఇంద్రసేనారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



## కొండగట్టు ఆలయ భూములు అంజన్నకే చెందాలి

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 22జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన భూములు పూర్తిగా దేవాలయానికే చెందాలని కోరుతూ ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి గారు మాట్లాడుతూ, కొంతకాలంగా కొండగట్టు ఆలయానికి చెందిన భూములను ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూములుగా గుర్తిస్తూ మార్కింగ్ చేయడం వల్ల ఆలయ అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయం ఈవో అనుమతి లేకుండా దేవ భూముల చుట్టూ హద్దులు ఏర్పాటు చేయడం తగదని, వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేసే భక్తులపై కొంతమంది హేళన చేయడం, ఇబ్బందులకు గురిచేయడం జరుగుతోందని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫారెస్ట్ అధికారులు మార్కింగ్ చేసిన భూములన్నీ దేవాలయ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆలయానికి చెందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



## కమలాపూర్ సర్పంచ్ గా కాశిరెడ్డి సునీత వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం

దేవరకొండ డిసెంబర్ 22 వార్త మిర్రర్ ::::::దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామంలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాశిరెడ్డి సునీత-వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ గా బోదాసు రాములు వారి పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ గ్రామ పాలక వర్గం సభ్యులు రేపాని యాదయ్య సదగోటి పద్మ నల్ల పెద్దయ్య శివర్ల మధు దుబ్బ చరణ్ (యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ) రేపాని శిరీష నర బుజ్జమ్మ లను శాలువాలతో పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు నాయకులు మాజీ సర్పంచ్ కార్యకర్తలు పాల్గొన్నారు.